ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disitrcts
సంపుటి - 01 సంచిక -349 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం 24 మార్చి 2025

# గరళం తాగేస్తున్నారు

## గ్రామీణ ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం

- గుక్కేడు మంచి నీళ్లు ఇవ్వండి మహా ప్రభో
- 40 ఏండ్లకే వృద్ధాప్యం మీదపడుతుంది
- కాళ్ళు చేతులు వంకర పోతున్నాయి

**కర్నూలు బ్యూరో, మార్చి 23 ( రిపబ్లిక్ న్యూస్):**

త్రాగేందుకు గుక్కేడు నీళ్లు లేక గ్రామీణ ప్రజలు అల్లాడిపోతున్నారు. బిందడు మంచి నీళ్ల కోసం మైళ్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో ఇబ్బందుల కు గురవుతున్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదు. ఎన్నో సంవత్సరం నుండి గ్రామీణ ప్రజలు ఎదురుకుంటున్నదే. ఎం పాపం చేశారని వీళ్లకు ఇంతటి శిక్ష. అధికారుల నిర్లక్ష ఫలితంగానే తాగునీరు అందుకో లేకపోతున్నారు. అధికారులు నిమ్మకు నీరు తెచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. గుక్కేడు మంచి నీళ్ళు ఇవ్వండి మాకు అంటూ అధికారుల కాళ్ళ పడుతున్నారు.

8లో





# 15-20 తేదీల మధ్య అమరావతికి ప్రధాని

- 250 ఎకరాల్లో భారీ బహిరంగ సభ
- వెలగపూడి సచివాలయం వెనుక ఎన్-9 రోడ్డు సమీపాన ఏర్పాటు
- రాజధానికి మోదీ వరాలిస్తారని రైతుల్లో ఆశలు



**అమరావతి మార్చి 23( రిపబ్లిక్ న్యూస్) :** నవ్యాంధ్ర రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ.. పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడానికి మరోసారి రానున్నారు. సుమారు రూ.42 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రావాలని సీఎం చంద్రబాబు ఆయన్ను ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని ప్రధాని కార్యాలయం (పీఎంవో) వర్గాలు ఆమోదించినప్పటికీ.. నిర్దిష్టమైన తేదీని ఖరారు చేయలేదు. అయితే ఏప్రిల్ 15-20 తేదీల నడుమ ఏదో ఒక రోజు ఆయన వస్తారని రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. అధికారిక షెడ్యూల్ విడుదల కానప్పటికీ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టింది. వెలగపూడిలోని సచివాలయ భవన సముదాయానికి వెనుకవైపు ఎన్-9 రోడ్డుకు పశ్చిమంగా ఉన్న ప్రాంతాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం సదరు ప్రాంగణాన్ని ఆదివారం నుంచి చదును చేయడం మొదలుపెట్టారు.సుమారు 16 పొక్లయిన్లు, 4 భారీ క్రేన్లు, 6 ట్రక్కులతో పనులు పెద్దఎత్తున మొదలుపెట్టారు. ఈ నెల 30వ తేదీన ఈ ప్రాంతంలోనే 30-40 ఎకరాల్లో ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నారు. ప్రధాని సభను కూడా ఇక్కడే ఏర్పాట్లు చేసే ఉద్దేశంతో విస్తీర్ణాన్ని 250 ఎకరాలకు పెంచి ఇప్పటి నుంచే సంబంధిత పనులు మొదలుపెట్టారు. ఇంకోవైపు.. తమకు మేలు చేకూర్చే విధంగా రాజధానిపై ప్రధాని మరిన్ని వరాలు ప్రకటిస్తారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



## రుషికొండకు బ్లూ ఫ్లాగ్ హెూదా పునరుద్ధరణ...

- మంత్రి కందుల దుర్గేశ్ స్పందన
- కొన్ని రోజుల కిందట విశాఖ రుషికొండ బీచ్ ను పరిశీలించిన బ్లూ ఫ్లాగ్ జ్యూరీ
- బ్లూ ఫ్లాగ్ ను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేశ్

2లో

# అకాల వర్షం.. బీభత్సం

- ఆరాతీసిన సీఎం చంద్రబాబు
- రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానలు
- అనంతపురంలో రైతుల ఆత్మహత్యాయత్నం
- మెరుగైన వైద్యం అందించాలని
- సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి మార్చి 23( రిపబ్లిక్ న్యూస్) :** అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయి తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అరటి రైతులు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో జరిగిన ఈ సంఘటనపై ఆయన జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు.
సమీక్షలో భాగంగా, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మరింత మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా జరిగిన పంట నష్టంపై సమగ్ర సమీక్ష జరిపారు. కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లోని 40 గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నివేదించారు. దాదాపు 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వారు వివరించారు. మిగతాది 2లో...

## బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర హీరోలు



- బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై ఫిర్యాదు
- తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కలకలం
- ఇప్పటికే పలువురు సినీ తారలపై కేసు
- బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై రామారావు అనే వ్యక్తి ఫిర్యాదు
- ఫన్88 బెట్టింగ్ యాప్ కు ప్రచారం చేశారంటూ ఆరోపణ

2లో

## టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణం

- టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు: విడదల రజని
- అక్రమ వసూళ్ల వ్యవహారంలో విడదల రజనిపై కేసు నమోదు
- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణమన్న రజని
- గతంలో తన కాల్ డేటా తీసే ప్రయత్నం కూడా చేశారని మండిపాటు

**అమరావతి మార్చి 23( రిపబ్లిక్ న్యూస్) :** లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరింపులకు గురిచేసి రూ.2.20 కోట్లు వసూలు చేశారంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై సీఐడీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విడదల రజని మీడియాతో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. నరసరావుపేట టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణమని అన్నారు. మిగతాది 2లో...



## ఏప్రిల్ నుంచే ఇంటర్ తరగతులు

- 7వ తేదీ నుంచి అడ్మిషన్లు..
- మధ్యలో వేసవి సెలవులు
- వచ్చే ఏడాది నుంచి ఎంబైపీసీ..
- గణితం, సైన్స్ సబ్జెక్టులు విలీనం
- విద్యాసంవత్సరం క్యాలెండర్ సిద్ధం..
- త్వరలోనే ప్రకటించనున్న బోర్డు



**అమరావతి మార్చి 23( రిపబ్లిక్ న్యూస్) :** ఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వం కీలక మార్పులు తీసుకు రానుంది. ఓవైపు విద్యాపరంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. తాజాగా విద్యా సంవత్సర కాలాన్ని కూడా మార్పు చేశారు. ఏటా జూన్ 1 నుంచి ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది. కానీ, ఈ ఏడాది నుంచి ఏప్రిల్ 1 నుంచే ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. మిగతాది 2లో...

## 27 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

- జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు
- -ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల



2లో

# 27 న విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

## రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు -ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

**అమరావతి మార్చి 23( రిపబ్లిక్ న్యూస్) :** పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు.ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఎంజీ రోడ్డు ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, కృష్ణా కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు,ప్రకాశం కురూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతపురంకు రూ.3. 50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది.

# అకాల వర్షం.. బీభత్సం

(మొదటి పేజి తరువాయి)

అకాల వర్షానికి ఈదురుగాలులు తోడవడంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో శనివారం సాయంత్రం ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. రూ.36.11 కోట్ల విలువైన పలు రకాల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. పంట కోత దశలోని అరటి, బొప్పాయితోపాటు మామిడి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. అనంతపురం జిల్లా పుట్లూరు, యల్లనూరు, యాడికి, శింగనమల మండలాల్లోని 557.20 హెక్టార్లలో రూ.34.82 కోట్ల విలువైన అరటి పంట దెబ్బతింది. అలాగే, 2 హెక్టార్లలో రూ.7.50 లక్షల విలువైన బొప్పాయి, రూ.లక్ష విలువైన మామిడి పంట దెబ్బతిన్నాయి. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో 35 హెక్టార్లలో రూ.30.09 లక్షల విలువైన మొక్కజొన్న దెబ్బతింది. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో 110.5 హెక్టార్లలో చేతికొచ్చిన రూ.1.20 కోట్ల విలువైన అరటి పంట దెబ్బతింది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో శనివారం రాత్రి దాదాపు గంటపాటు వీచిన ఈదురుగాలులకు వడగండ్లు కూడా తోడవడంతో అరటి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దిగుబడులు వచ్చే సమయానికి పంట నేలమట్టమైదని రైతులు వాపోతున్నారు. లింగాల మండలంలో దాదాపు 2455 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రరెడ్డి తెలిపారు. దాదాపు రూ.20 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశామన్నారు. నష్ట నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాంతంలో వర్షం కురవడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శనివారం రాత్రి పలు విమానాలు ఆలస్యంగా రాకపోకలు సాగించినట్టు విమానాశ్రయ అధికారులు తెలిపారు. శనివారం రాత్రి కురిసిన వర్షం బెంగళూరులో విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌పై ప్రభావం చూపిందని ఇండిగో సంస్థ 'ఎక్స్'లో తెలిపింది. సూక్ష్మంగా గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారం పంపుతామని పేర్కొంది. ప్రయాణాల్లో మార్పులు అవసరం అనుకుంటే వెబ్‌సైట్ ద్వారా రీబుకింగ్‌ను ఎంపిక చేసుకోవచ్చని తెలిపింది. ఎయిరిండియా కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేసింది. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు వెళ్లేముందు విమానం స్టేటస్‌ను పరిశీలించాలని 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. బెంగళూరులో కొన్ని రోడ్లపై వర్షం నీరు చేరి, ట్రాఫిక్ స్తంభించిన అంశాలను ప్రస్తావించింది. విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో హుణసమారనహళ్లి వద్ద రోడ్డుపై భారీగా వర్షం నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆదివారం తెల్లవారుజాము నుంచి విమానాలు యథాతథంగా రాకపోకలు సాగించాయి. వడగళ్ల వానతో జరిగిన పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, తగిన సూచనలు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను నిర్దేశించారు.

**నేడూ ఈదురుగాలులు.. వడగళ్ల వాన ముప్పు**

విదర్భ నుంచి మధ్య మహారాష్ట్ర, కర్ణాటక మీదుగా కేరళ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. మరోవైపు బంగాళాఖాతంలో కొనసాగుతున్న అధికపీడనం ప్రభావంతో సముద్రం నుంచి భూఉపరితలంపైకి తేమగాలులు వీస్తున్నాయి. వీటికి వాయవ్య భారతం నుంచి వీచే పొడిగాలులు కలుస్తున్నాయి. వీటన్నింటి ప్రభావంతో రాయలసీమ, కోస్తాలో వాతావరణంలో అనిశ్చితి నెలకొని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. అక్కడక్కడ గాలులు వీచాయి. శ్రీసత్యసాయి జిల్లా గంజివారిపల్లెలో 33.25 మి.మీ., అన్నమయ్య జిల్లా వలసపల్లెలో 29.75 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఆదివారం మేఘాలు ఆవరించడంతో ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గింది. రానున్న 24 గంటల్లో రాయలసీమ, కోస్తాలో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులుతో వర్షాలు కురుస్తాయని, ఒకటి, రెండుచోట్ల వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది

# ఏప్రిల్ నుంచే ఇంటర్ తరగతులు

**(మొదటి పేజి తరువాయి)** ఈ మేరకు ఇంటర్ విద్యామండలి అకడమిక్ క్యాలెండర్‌ను సిద్ధం చేసింది. దీని ప్రకారం 2025-26 ఇంటర్ విద్యా సంవత్సరం రానున్న ఏప్రిల్‌లోనే ప్రారంభమవుతుంది. 23వ తేదీ వరకు తరగతులు నిర్వహిస్తారు. ఏప్రిల్ 7వ తేదీ నుంచి అడ్మిషన్లు మొదలుకానున్నాయి. అదే నెల 24 నుంచి మే నెలాఖరు వరకు వేసవి సెలవులు ఇస్తారు. జూన్ 1న మళ్లీ కాలేజీలు పునఃప్రారంభమవుతాయి. అయితే, ఈ ఏడాది జూన్1 ఆదివారం కావడంతో 2న కాలేజీలు తిరిగి ప్రారంభమవుతాయి. మొత్తం 235 రోజుల పాటు ఇంటర్ తరగతులు నిర్వహించేలా విద్యా సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించారు. వేసవి సెలవులు కాకుండా 79 సెలవులు విద్యా సంవత్సరంలో ఉంటాయి. అలాగే వచ్చే ఏడాది నుంచి సబ్జెక్టుల్లోనూ ఇంటర్ బోర్డు సమూల మార్పులు చేసింది. ప్రస్తుతం గణితం ఏ, బీ రెండు సబ్జెక్టులుగా ఉండగా, వాటిని ఒకటిగా మార్చింది.అలాగే వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం సబ్జెక్టులను జీవశాస్త్రంగా(బయాలజీ) మార్పు చేశారు దీంతో ఇంటర్‌లో సైన్స్ గ్రూపుల్లో ఇకపై 5 సబ్జెక్టులే ఉంటాయి. ఎంపీసీలో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ తప్పనిసరి సబ్జెక్టులుగా ఉంటాయి. మరో సబ్జెక్టును ఆప్షనల్‌గా ఎంపిక చేసుకోవచ్చు. విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టును ఎంపిక చేసుకుని చదవొచ్చు. బైపీసీలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లిష్, ఒక ఎంపిక సబ్జెక్టు ఉంటాయి. ఈ రెండు గ్రూపుల విద్యార్థులు ఆరో సబ్జెక్టు ఏదైనా కావాలనుకుంటే చదువుకోవచ్చు. అదనపు సబ్జెక్టు మార్కులు మొత్తం మార్కుల్లో కలపరు. అలాగే ఉన్నతవిద్యలో ఇంజనీరింగ్, మెడిసిన్‌లో అవకాశాన్ని బట్టి ఏదైనా చదవాలనుకునేవారికి 'ఎంబైపీసీ' గ్రూపును ప్రవేశపెడుతున్నారు. దీనిలో గణితం, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ ఉంటాయి. కావాలంటే అదనపు సబ్జెక్టు తీసుకోవచ్చు. మొత్తం వెయ్యి మార్కులకే పరీక్షలు జరుగుతాయి. దీనిపై త్వరలోనే ప్రకటన విడుదలకానుంది.

# భర్తకు భార్య భరణం చెల్లించాలంటే

**జపాన్ :**భరించలేని భార్యకు విడాకులు ఇవ్వాలంటే భర్త భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. తన సొంత ఆస్తులను భార్యకు కోల్పోవాలి. కోర్టులో భార్య ఏం చెబితే అదే చట్టం!.. హిందూ వివాహ చట్టం గురించి ఇలాంటి ఎన్నో అపోహలు ఉన్నాయి. నిరూపించగలిగితే భర్త కూడా భార్య నుంచి భరణం అందుకోగలడా? అంటే.. అదెలాగో తెలుసా? ఇది తెలుసుకోవాలంటే అసలు కోర్టులు భరణాన్ని ఎలా నిర్ణయిస్తాయో తెలుసుకోవాలి.విడాకుల సందర్భంలో భార్యాభర్తలిద్దరి ఆర్థిక స్థితి, ఆధారపడిన జీవిత భాగస్వామి, పిల్లల న్యాయపరమైన అవసరాలు, దరఖాస్తుదారుడి స్వతంత్ర ఆదాయం -ఆస్తులు లేదా ఆధారపడిన జీవిత భాగస్వామి చేసే చట్టపరమైన ఖర్చులు, ఇరు పార్టీల ఆదాయం, వివాహ సమయంలో ప్రవర్తన, సామాజిక, ఆర్థిక స్థితి, వ్యక్తిగత ఖర్చులు వంటి అనేక అంశాలను ఫ్యామిలీ కోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది. ఇవన్నీ చాలా కాంప్లికేషన్లను తెస్తాయి గనుక చాలా భరణ వివాదాలు సుప్రీంకోర్టుకు చేరుకుంటాయి! అని భారత సుప్రీంకోర్టు న్యాయవాది ఒకరు చెప్పారు.భరణ చట్టాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు గతంలోనే హెచ్చరించింది. భరణం ఉద్దేశ్యం ఆధారపడిన జీవిత భాగస్వామికి మద్దతు ఇవ్వడం.. దీని అర్థం ఇతర పక్షాన్ని శిక్షించడం కాదని పేర్కొంది. పురుషులు భరణం పొందవచ్చా? అంటే.. భరణం సాధారణంగా భార్యలకు ఆర్థిక సహాయాన్ని ఉద్దేశించినది.. అయితే చాలా అసాధారణ పరిస్థితులలో మగవారు కూడా భరణం




పొందేందుకు భారతీయ చట్టంలో క్లాజ్ ఉంది.హిందూ వివాహ చట్టం, 1955లోని సెక్షన్లు 24 25 ప్రకారం, భర్తలు తమ భార్యలపై ఆర్థికంగా ఆధారపడటాన్ని నిరూపించగలిగితే భరణం అభ్యర్థించవచ్చు. అయితే ప్రత్యేక వివాహ చట్టం 1954 , గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 2005 వంటి చట్టాలు ప్రధానంగా భర్తలు భార్యలకు భరణం చెల్లించడం గురించే నిర్దేశిస్తాయి. భర్త ఏదైనా అంగవైకల్యం కారణంగా సంపాదించలేని స్థితిలో ఉంటే, అతడికి సంపాదించే భార్య భరణం చెల్లించుకోవాలి. అయితే కోర్టులు చాలావరకూ పురుషులకు భరణం ఇవ్వడానికి ఇష్టపడవు! అని సుప్రీం లాయర్ ఒకరు విశ్లేషించారు.

ఇతర దేశాలలో భరణం లెక్కింపులు, జీవిత భాగస్వామి మద్దతు విషయానికి వస్తే వివిధ దేశాలు విభిన్న విధానాలను అనుసరిస్తాయి. అమెరికా, యూకేలో కొన్ని రాష్ట్రాలు కోర్టులు ఒక స్థిరమైన సూత్రాన్ని ఉపయోగిస్తాయి. మరికొన్ని దేశాల్లో జీవితాంతం చెల్లింపుల కంటే స్వల్పకాలిక ఆర్థిక సహాయం కోరతాయి. స్కాండినేవియన్ దేశాలలో భరణం చాలా అరుదు. ఎందుకంటే భాగస్వాములిద్దరూ ఎవరికి వారు సంపాదనాపరులుగా ఉంటారు. చైనా, జపాన్ లో కోర్టులు ఒకేసారి చెల్లింపు పరిష్కారం నిర్ణయిస్తాయి. మధ్యప్రాచ్య దేశాలు షరియా చట్టాన్ని అనుసరిస్తాయి. మద్దతు సాధారణంగా విడాకుల తర్వాత స్వల్ప కాలానికి పరిమితం. భారతదేశంలో విడాకుల వ్యవహారం తప్పుడు పంథాలో భర్తను బలి పశువును చేసే విధంగా చాలా కాలం ఉందని ప్రముఖ అడ్వకేట్ వ్యాఖ్యానించారు. దీనితో పోలిస్తే చాలా దేశాలు తప్పుకు ఆస్కారం లేని విధానాన్ని విడాకులలో అనుసరి స్తున్నాయని ఆయన తెలిపారు.కేసుల వారీగా విధానం భరణ చెల్లింపులను ఇతర పాశ్చాత్య న్యాయ వ్యవస్థల మాదిరిగా కాకుండా, భారతీయ కోర్టులు ప్రతి కేసును ఒక్కొక్కటిగా విడిగా చూస్తాయి. ఇరు పార్టీల ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి కోర్టు ఏకమొ త్తం చెల్లింపు లేదా నెలవారీ నిర్వహణను ఆదేశించవచ్చు. క్రికెటర్ చాహల్- ధనశ్రీ విడాకుల వ్యవహారంలో 4.75 కోట్ల చెల్లింపుతో కాపురం ముగింపు తీర్పు వెలువడిన నేపథ్యంలో భరణంపై మరోసారి చాలా చర్చ సాగుతోంది.

## వామనాశ్రమ మహా స్వామీజీ రమణ స్వామి ఆశీర్వచనాలు తీసుకున్న ఇచ్చోడ ఆర్యవైశ్యులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కన్యకా పరమేశ్వరీ ఆలయం లో నిర్వహించిన వైశ్యుల కుల గురువు



**ఇచ్చోడ మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్):-** వామనాశ్రమ మహా స్వామీజీ శ్రీ శ్రీ రమణ స్వామీజీ గారిని ఇచ్చోడ మండల ఆర్యవైశ్య సంఘం వారి ఆహ్వానం మేరకు.. మండల కేంద్రంలో గల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగి శెట్టి సంతోష్ ఇంట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం మహిళా సభ్యులు మంగళ హారతులతో స్వాగతం పలికారు స్వామీ వారి ఆశీర్వచనాలు తీసుకున్న ఆర్య వైశ్యులు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు సంఘ సభ్యులు అదిలాబాద్ జిల్లా గురు సేవా సమితి అధ్యక్షుడు పోలార్ వార్ శివ కుమార్ అదిలాబాద్ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు కొత్తవార్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

## పెట్నికోట సీతారామ కళ్యాణ మహోత్సవానికి మంత్రికి ఆహ్వానం.



బనగానపల్లె, మార్చి 23, రిపబ్లిక్ న్యూస్ ::

బనగానపల్లె నియోజకవర్గం, కొలిమిగుండ్ల మండలం, పెట్నికోట గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణంకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి - బీసీ ఇందిరమ్మ దంపతులకు ఆహ్వానం..శ్రీరామనవమిని పురస్కరించుకుని ఏప్రిల్ 6 వ తేదీన పెట్నికోట గ్రామంలో వైభవంగా నిర్వహించనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులకు ఆహ్వానం పలికిన పెట్నికోట గ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నిర్వాహకులు..

## టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణం

(మొదటి పేజి తరువాయి)

ఆయన చేస్తున్న వ్యాపార లావాదేవీలకు సహకరించాలని గతంలో తనపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని... దానికి తాను అంగీకరించకపోవడంతో తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. తనపై అక్రమ కేసులు పెట్టించి, రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రజని అన్నారు. తన కుటుంబాన్ని, జర్మనీలో ఉన్న తన మరిదిని కూడా వివాదంలోకి లాగుతున్నారని మండిపడ్డారు. అంతా తాను చూసుకుంటానని చెప్పి, ఆ తర్వాత తప్పుడు కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. కృష్ణదేవరాయలు గతం నుంచే తనపై ద్వేషంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. 2020లో వైఎస్ వర్ధంతి సందర్భంగా గురజాల పీఎస్ లో ఆయన అధికారాన్ని తమపై చూపించారని రజని చెప్పారు. తన ఫోన్ డేటాను తీసే ప్రయత్నం కూడా చేశారని... ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే కాల్ డేటాను తీసే అధికారం ఎంపీకి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తనపై కేసు నమోదు చేయడం రాజకీయ కుట్రలో భాగమని చెప్పారు.

## రుషికొండకు బ్లూ ఫ్లాగ్ హోదా పునరుద్ధరణ...

విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ హోదాను పునరుద్ధరించడం తెలిసిందే. బ్లూ ఫ్లాగ్ జ్యూరీ శుక్రవారం నాడు రుషికొండ బీచ్ ను పరిశీలించి, అన్ని అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసింది. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరిస్తున్నట్టు బ్లూ ఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపై ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. ముఖ్యంగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వివరించారు. మరి కొన్ని బీచ్ లకు కూడా బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

## బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర హీరోలు

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంల టాలీవుడ్ లో కలకలం రేపుతోంది. ఇప్పటికే పలువురు సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. తాజాగా అగ్రహీరోలు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పైనా ఫిర్యాదు చేసారు. వీరు బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేశారంటూ హైదరాబాద్ పోలీసులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు అందింది.రామారావు అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. ఫన్88 అనే బెట్టింగ్ యాప్ కు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ ప్రచారం చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్ద హీరోలు ప్రమోటింగ్ చేయడం వల్ల చాలామంది ఈ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టి పెద్ద ఎత్తున నష్టపోయారని రామారావు వివరించారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, ప్రణీతలపై ఇప్పటికే కేసులు నమోదవడం తెలిసిందే. పలువురు యాంకర్లు, యూట్యూబర్లు కూడా కేసులు ఎదుర్కొంటున్నారు.

## బెంగళూరు నుంచి పులివెందులకు జగన్

పులివెందుల, మార్చి 23: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీప బంధువు విజయశేఖర్‌రెడ్డి(69) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. దీంతో జగన్ సతీసమేతంగా బెంగళూరు నుంచి హెలికాప్టర్లో పులివెందుల చేరుకున్నారు. విజయశేఖర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, కడప మేయర్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత జగన్ భాకరాపురంలోని తన ఇంటికి వచ్చారు. సోమవారం లింగాల మండలంలో పర్యటిస్తారు. శనివారం రాత్రి పెనుగాలులకు పెద్దఎత్తున ధ్వంసమైన అరటితోటలను పరిశీలిస్తారు. తర్వాత పులివెందులకు తిరిగొచ్చి తాడేపల్లికి బయల్దేరతారని వైసీపీ వర్గాలు తెలిపాయి.

# రేపు 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




కర్నూలు ప్రతినిధి మార్చి 23(రిపబ్లిక్ న్యూస్) నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో ఉన్న ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# పూడికతీత వ్యర్థాలను త్వరితగతిన తొలగించాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు






**కర్నూలు ప్రతినిధి మార్చి23 (రిపబ్లిక్ న్యూస్)** నగరంలోని మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టిన అనంతరం వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన సి.క్యాంపు, చెక్‌పోస్ట్, ఎన్ఆర్ పేటలో వివిధ కాలనీల్లో పర్యటించారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా ప్రతి వీధి చివరి వరకు పూడికతీత పనులను పకడ్బందీగా చేపట్టాలని, పారిశుద్ధ్యం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. రహదారులు అపరిశుభ్రంగా ఉండకూడదని, తనిఖీదారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మురుగు కాలువలపై ఆక్రమణలను పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని తొలగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారుడు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ లో జరిగిన సీనియర్ జాతీయ బదిరుల క్రీడల్లో కర్నూలు ఆణిముత్యం






**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్):** మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన సీనియర్ జాతీయ బధిరుల(డెఫ్ ) క్రీడలలో మన కర్నూలు ఆణి ముత్యం, అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి మరియు కర్నూలు జిల్లా లో డిప్యూటీ రిజిస్ట్రార్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ గావిధులు నిర్వహిస్తున్న షేక్ జాఫ్రీన్ గారు మహిళల సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారు మరియు నంద్యాలకు చెందిన సాయి చందన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారు. అందువల్ల, 2025 నవంబర్ నెలలో జపాన్‌లో జరగనున్న బధిరుల(డెఫ్ )ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి షేక్ జాఫ్రిన్ అర్హత సాధించిందని గర్వంగా తెలియజేస్తున్నాము.క్రీడాకారుల తరుపున,క్రీడా సంఘాల తరుపున వ్యాయామ ఉపాధ్యాయుల తరుపున వారికి హార్దిక అభినందనలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపిన మాలమహానాడు



**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వానికి మాలల మద్దతు సంపూర్ణంగా మద్దతు ఉంటుందని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పిడతల వెంకటస్వామి తెలియజేశారు ఆదివారం కర్నూల్ బిర్లా కాంపౌండ్ జగదీష్ మాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి డైరెక్షన్ లో జూపూడి ప్రభాకర్, హర్ష కుమార్ ఇద్దరూ రాజకీయ లబ్ధి కోసం పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మాలల జేఏసీ పేరుతో సభలు సమావేశాలు పెడుతూ మాలలకు మాయ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, భారత రాజ్యాంగం పట్ల మాలల పట్ల వారికి చిత్తశుద్ధి ఉన్న మాలలపై ప్రేమ ఉన్న వారు ఉన్న పార్టీలకు వెంటనే రాజీనామా చేసి మాలల పక్షాన మాట్లాడితే మంచిదన్నారు, మాలలను జేఏసీ పేరుతో మోసం చేయడం జూపూడి ప్రభాకర్ హర్ష కుమార్ ఇకముందు మానుకోవాలన్నారు వికలాంగులు వృద్ధులు వితంతువులు శ్రమజీవులు కార్మికులు విద్యార్థులు ఉద్యోగుల హక్కుల కోసం వారి భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మొదటి విడత ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలలో రెండో విడత తెలంగాణ లో త్వరలో రెండు తెలుగు రాష్ట్రాలలో మాలల ఆత్మగౌరవ యాత్ర చేస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి తెలిపారు.

# నగరంలోని 50 వేల మందికి ఇంటి స్థలాలు ఇవ్వాలి







## ...సిపిఐ పార్టీ

**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు నగరంలోని దాదాపు 32 వార్డుల ఇంటి స్థలాల లబ్ధిదారుల కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశం కి అధ్యక్షురాలుగా ఇంటి స్థలాల లబ్ధిదారుల నగర కన్వీనర్ రబియా అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశంకి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే జగన్నాథం సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణ రెడ్డి ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కామ్రేడ్.పి.శ్రావణి గార్లు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలోని ఇంటి స్థలం లేక దరఖాస్తు



చేసుకున్న ప్రతి పేదోడికి ఎలాంటి షరతులు లేకుండా రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకునేటట్టు సంబంధిత సచివాలయాలలో సైటు ఓపెన్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి క్యాబినెట్ ఆమోదం పొంది దాదాపు నెలల గడుస్తున్న ఇప్పటిదాకా సంబంధిత అధికారులకు ఆదేశాలు అంతకపోవడం ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కుటమి ప్రభుత్వానికి ఇంటి స్థలం లేనని పేదవారి పట్ల ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉంటే ఉన్న తక్షణమే సచివాలయం ఆన్లైన్ సైట్ ఓపెన్ చేయాలని

ఇప్పటికే జిల్లా కలెక్టర్ కర్నూలు నగరంలో దాదాపు 35 వేలకు పైనే ఇంటి స్థలాలకు సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకున్నారని తెలియజేశారు ప్రభుత్వం ఇలాగే నిద్ర పోయినట్లు నటిస్తేభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో చేసే పోరాటాలలో నగరంలోని ఇంటి స్థలం లేని ప్రతి పేదోడు సిపిఐ జండా పట్టుకొని ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్న 32 వార్డుల ఇంటి స్థలా లబ్ధిదారుల కన్వీనర్లుపాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ చేసిన... కర్నూలు పోలీసులు.

## -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.







కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్) ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు అధికారులు రౌడీషీటర్లను హెచ్చరించారు. జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.నేరచరిత్ర గలవారికి , రౌడీ షీటర్లకు, చెడు నడత కలిగిన వారికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 584 మంది కి పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

**సబ్ డివిజన్ ల వారీగా...**

1) కర్నూలు - 199 , 2) ఆదోని - 87 , 3) పత్తికొండ - 112 , 4) ఎమ్మిగనూరు - 186.

రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ చేశారు.

సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక



కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# విద్యార్థుల కోసం విస్తృత ప్రచారం

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆదర్శ పాఠశాల ప్రచారం




**గోడలకు అంటించిన ఏపీ మోడల్ స్కూల్ కరపత్రాలు**

బండి ఆత్మకూరు, మార్చి 23, (రిపబ్లిక్ న్యూస్):- మండల కేంద్రం బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రఫీ విద్యార్థుల కోసం విస్తృత ప్రచారం చేపట్టారు.స్థానిక మోడల్ స్కూల్లో ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం చేరే విద్యార్థుల కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ ఇప్పటికే పత్రిక ప్రకటనలు ఆయన జారీ చేశారు. అక్కడితో ఆగకుండా ఆయన తన వంతు బాధ్యతగా మండలంలోని అన్ని గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయించి విస్తృత ప్రచారం చేపట్టారు. అంతేకాకుండా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజలందరికీ తెలిసే విధంగా కరపత్రాలు గోడలకు అంటించి కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా మెరుగైన విద్య అందిస్తామని ప్రచారం చేపట్టారు. దీంతో గ్రామాల్లో ప్రజలు ఆదర్శ పాఠశాల ఈ విధమైన ప్రచారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంతోపాటు చదువులోనూ విద్యార్థులు ఆదర్శంగానే నిలుస్తున్నారు. ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం చేరే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మరోసారి కోరారు.

# భగత్ సింగ్ రాజ్ గురు సుఖాదేవ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన






**కర్నూలు ప్రతినిధి మార్చి 23(రిపబ్లిక్ న్యూస్)** భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భగత్ సింగ్ రాజుకు సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ బాషా అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అబూబకర్ మాట్లాడుతూ 1907లో బంగా గ్రామం లాయలు పూర్ జిల్లాలో భగత్ సింగ్ జన్మించారు. 13 ఏళ్ల వయసులోనే జలియన్వాలాబాగ్ ఉద్యమాన్ని చూచి చెల్లించిపోయి బ్రిటిష్ వాళ్ళ కాల్పుల్లో మరణించిన వారి రక్తపు మట్టిని ముద్దచేసి మరిగిపోయారు. నవ్ జవాన్ భారత్ సభ లో చేరి అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. లాలాలజపతిరాయ్ నీ పోలీసులు కాల్పులు చేస్తే కాల్పులకు పాల్పడిన పోలీసు అధికారిని అంతమొందించారు. పొగ బాంబులు విసిరి ఇంక్లాబ్ జిందాబాద్ నినాదాలు ఇస్తూ పారిపోవడానికి అవకాశం ఉన్న పారిపోకుండా కోర్టులను సైతం ఉపయోగించి భారత స్వాతంత్ర ఉద్యమాన్ని విద్యార్థులు యువకులు ఉవ్వెత్తున పాల్గొనే లాగా చేసిన ఘనమైన చరిత్ర కలిగిన వీరులని తెలిపారు. 1931 మార్చి 23 లాహోర్ జైల్లో నవ్వుతూ ఉరికంబాన్ని ముద్దాడారు. భారత స్వాతంత్ర హిందూ మహాసభ ముస్లిం లీగ్ ఆర్ఎస్ఎస్ లాంటి మత సంస్థలు ఉద్యమానికి తూట్లు పొడుస్తే భగత్ సింగ్ బృందం టెర్రరిజం నుండి మార్క్సిజం వైపుకు, నాస్తిక వాదం వైపు మళ్లారు. వారి స్ఫూర్తితో ఏనాడు భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని నకిలీ దేశభక్తులు దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి నిరుద్యోగాన్ని పేదరికాన్ని డ్రగ్స్ను భారీగా పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. లౌకిక భారత రాజ్యాంగాన్ని మతోన్మాదుల నుండి కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులకు నిజమైన నివాళి అంటే వారు కోరుకున్న విధంగా భారతదేశానికి తెల్లదొరలపై నల్ల దొరలు రావడం కాదు దేశంలో సమ సమాజం రావాలని దానికోసం విద్యార్థులు యువకులంతా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఓల్డ్ సిటీ కార్యదర్శి అంజి న్యూ సిటీ ఉపాధ్యక్షులు వీరేష్, మహేష్ సహాయ కార్యదర్శి ధను విజయ్ దివాకర్ కిరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమర్ నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ నగర సహాయ కార్యదర్శిలు పృథ్వి, ఆదిత్య నగర కమిటీ సభ్యులు హరి, మురళి , వలి పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

**- బీసీ కులగణన చేపట్టాలి - జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు**

కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు స్థానిక పట్టణంలోని బి క్యాంపు సమీపంలో గల పూలే భవన్ నందు ఆదివారం ఉదయం పది గంటలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు లాయర్ మురళీమోహన్ అధ్యక్షతన కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు గారు రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్ గారు హాజరయ్యారు..

అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాస్ గారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశబ్దాలు దాటుతున్న బీసీలు బిచ్చగాల్లు గానే ఉన్నారు కానీ వారి హక్కులను పాలక పార్టీలు కాలరాస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీ కులగరణ చేపట్టి దేశంలో కానీ రాష్ట్రంలో గాని బీసీలకు చట్టసభల్లో ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రాజ్యసభలు కేటాయించి జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం చేయాలని ఆయన కోరారు... ఈ రాష్ట్రంలో దేశంలో బీసీల ప్రయోజనాలు దెబ్బతీస్తూ మానవహక్కులు కాల రాస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు...

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉందని బీసీలకు పార్టీ పదవుల్లో నామినేటర్ పదవుల్లో ఎమ్మెల్సీలు కేటాయించి న్యాయం చేయాలని గత ప్రభుత్వంలో బీసీల అబద్రత భవానికి గురయ్యారని కావున టిడిపి హాయంలో బీసీలకు భద్రత కల్పిస్తూ బీసీల రక్షణ చట్టం అమలు



చేయాలని.. అలాగే బీసీలకు బిసి సబ్ ప్లాన్ అమలు చేయాలని.. బీసీలకు అంతో ఇంతో న్యాయం జరుగుతుంది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోనే మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కుమ్మరి రామకృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కుమ్మరి రాజేశ్వరి, జిల్లా కార్యదర్శిగా కే శ్రీనివాసులు గారు.జిల్లా ట్రెజరర్ కే.బజారన్న, కే గిరిబాబు జిల్లా సహాయ కార్యదర్శిగ. ఏం రవికుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఏ నాగార్జున జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా,.....బి రాధ జిల్లా కార్యదర్శి గ,, సి. రేణుక జిల్లా ఉపాధ్యక్షులు గ, కే లింగన్న కర్నూలు నగర ఉపాధ్యక్షులుగ. నియమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విలేఖరి మద్దిలేటి, ప్రచార కార్యదర్శి వేంపేట రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర యాదవ్.. యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బెస్త గ్యాస్ శ్రీనివాసులు గారు,, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శకుంతల ప్రధాన కార్యదర్శి భారతి గొర్రెల పెంపకం దారుల చైర్మన్ కురువ శ్రీనివాసులు, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడాల నాగరాజు గారు, ఉప్పరి సంఘం రాష్ట్ర నాయకులు ఉప్పరి శివన్న, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ధర్మ, ఏపీ బెస్త సంఘం రాష్ట్ర కన్వీనర్ పీజీ వెంకటేష్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని సబ్ డివిజన్ లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు**

**సరైన దృవపత్రాలు లేని సుమారు 51 మోటార్ సైకిళ్ళు...06 ఆటోలు స్వాధీనం - 09 క్వాటర్ బాటిల్లు 10 లీటర్ల నాటు సారా సీజ్.**









నంద్యాల క్రైం, మార్చి 23, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలోని అన్నీ సబ్ డివిజన్ లలోని నంద్యాల టూ టౌన్, బనగానపల్లె, సంజామల, ఆళ్లగడ్డ టౌన్ ముచ్చుమర్రి మొదలగు పోలీసు స్టేషన్ లో పరిదిలో ఏకకాలంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అదికారులు ఆధ్వర్యంలో పైన తెల్పిన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారివారి పోలీసు స్టేషన్ క్యూ.ఆర్.టీ సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి నేడు తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. సరైన దృవపత్రాలు లేని సుమారు 51 మోటార్ సైకిళ్ళు...06 ఆటోలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. 09 క్వాటర్ బాటిళ్ళు,10 లీటర్ల నాటు సారాను సీజ్ చేయడం జరిగింది. పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ చేసిన గ్రామాలలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పించారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కోన్నారు. ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# చెత్తగా టిడ్కో గృహాలు

**టిడ్కో గృహాల ను పట్టించుకోని పారిశుధ్య అధికారులు - చెత్త వాహనాలు రావు.. చెత్త డబ్బాలు ఉండవు**






**నంద్యాల నూనెపల్లె, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని ఎస్.ఆర్.బి.రోడ్డు వద్ద గల టిడ్కో గృహాల నందు చెత్త వేయడానికి చెత్త డబ్బాలు లేక, చెత్త వాహనాలు రాకపోవడం టిడ్కో గృహాలు, చుట్టూ ప్రక్కల ప్రదేశాలు చెత్త దిబ్బల తయారవుతున్నాయి. లబ్ధిదారులు, ప్రజలు వాటిని చూసి చెత్త టిడ్కో గృహాలు అని అనుకుంటున్నారు. చెత్త వాహానాలు టిడ్కో గృహాల చుట్టూ పక్కల ప్రదేశాలైన నందమూరి నగర్, వై.ఎస్.ఆర్ నగర్, టిడ్కో గృహాల పక్కనే ఉన్న అతి ఖరీదైన రాయల్ హెూం కాంపౌండ్లోకి చెత్త వాహానాలు వచ్చి చెత్తను తీసుకువెళ్తుంటాయి కానీ టిడ్కో గృహాల వైపు కనీసం చెత్త వాహానాలు తిరిగి కూడా చూడవు. ప్రభుత్వ కట్టడాల్లో ఉన్న పేదలకు విలువ కూడా లేదా అని టిడ్కో నివాసులు అనుకుంటున్నారు. టిడ్కో గృహాలు పారిశుద్ధ్య అధికారులకు కనిపించడం లేదని ఇక్కడ చెత్త డబ్బాలు కూడా ఏర్పాటు చేయలేదని ఎందుకు పారిశుద్ధ్య అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారని ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారేమో అందుకే టిడ్కో గృహాలు చెత్తగా ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు. 2017 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి టిడ్కో గృహాలను నిర్మించారు. ఇల్లు లేని వారికి స్థలాలు లేని వారి కోసం సీఎం చంద్రబాబు నిర్మించినా టిడ్కో గృహాల పట్ల పేద ప్రజలు, లబ్ధిదారులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. తదుపరి ఎన్నికలలో వైకాపా అధికారంలోకి రావడంతో జగన్ చంద్రబాబు పై కక్షతో టిడ్కో గృహాలు అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి రంగులు మాత్రం వేసి వదిలేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా టిడ్కో గృహాల అభివృద్ధిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టిడ్కో గృహాల నివాసులు ఆవేదన చెందుతున్నారు. చెత్త డబ్బాలు లేక చెత్తను ప్రజలు ఎక్కడ పడవేయాలో తెలియక ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు ప్రదేశాలను చెత్త దిబ్బల మారుస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేయడం కాదు.. ప్రభుత్వం ప్రజలకు శుభ్రతకు తగిన సదుపాయాలు కూడా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# కర్నాటక భక్తులకు సేవ కార్యక్రమం చేసిన శ్రీ పతాంజలి సాయినాథ్ యోగా సభ్యులు



**కర్నూలు ప్రతినిధి మార్చి 23 రిపబ్లిక్ న్యూస్**

ప్రతి సంవత్సరం ఉగాది పండుగకు కర్నాటక రాష్ట్రం నుంచి శ్రీశైలానికి కాలినడకన భక్తులు పెద్ద సంఖ్యలో వెళ్తుంటారు. మార్గమధ్యంలో కర్నూలు కు చేరుకున్న శివ భక్తులకు కర్నూలు వాసులు అల్పాహారం, మంచి నీరు అందిస్తుంటారు. కర్నూలు లోని శ్రీ పతాంజలి సాయినాథ్ యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో బళ్లారి చౌరస్తా వద్ద కర్నాటక భక్తులకు అరటి, ద్రాక్ష, సపోటా, రేగి, కలెంగడి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్ లు అందించారు. భక్తులకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని యోగా గురువు పెరుమాళ్ల దత్తయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం కన్నడ భక్తులకు సేవ కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో కర్నూలు ఏపీ ఎస్పీ బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాష, యోగా గురువు పెరుమాళ్ల దత్తయ్య, సుచరిత, విశాలక్ష్మి, యాదమ్మ, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు పొలము బ్యాప్టిస్టు సంఘుల సమాజము నూతన కార్యవర్గము ఏకగ్రీవం



**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు పొలము బ్యాప్టిస్టు సంఘుల సమాజము నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్నూలు పొలము బ్యాప్టిస్టు సంఘుల సమాజము అధ్యక్షుడు పీ. రవీంద్ర కుమార్ మరణించినందున సభ్యుల అత్యవసర సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు మీడియా సమావేశంలో తెలిపారు. నూతన అధ్యక్షుడు గా పి. సోలమాన్ రాజు,ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ పాస్టర్, సెక్రటరీ పి. విశ్వకాంత్, ట్రెజరర్ గా విశ్వరాజును ఎన్నుకున్నారు. ఈనూతన కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యవర్గము కర్నూలు పొలము సమాజముల యందలి ఎ.బి.యం. ఎలిమెంటరీ స్కూల్, హైస్కూల్, ఇ.సి.యం, కోల్స్ హైస్కూలు మరియు కాలేజ్,. ఎస్టీబీసీ డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు అధ్యక్షుడు సాల్ మన్ రాజును సన్మానించారు. ఈకార్యక్రమంలో పాస్టర్ రవికుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి



కర్నూలు ప్రతినిధి మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యోగులు సర్వసభ్య సమావేశం నిర్వహించుకున్నారు. కర్నూలు జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి రాష్ట్ర చైర్మన్ సేవా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నంద్యాల, కర్నూలు జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధి సేవా నాయక్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల కొరత ఉన్నందున పనిభారం ఎక్కువగా ఉందన్నారు. పశువులకు వ్యాక్సిన్ వేసేందుకు ఫీల్డ్ కు వెళ్లినప్పుడు ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయని వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. మహిళా ఉద్యోగులకు కనీస వసతులు కల్పించాలని ఆయన కోరారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న నంద్యాల పోలీస్ అధికారులు**

**రౌడీ షీటర్ల జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా**



నంద్యాల క్రైం, మార్చి 23, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని,నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# చెడు పై యుద్ధం ప్రకటించి ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన ప్రవక్త బోధనలు అందరికి ఉపయోగం



**కర్నూలు ప్రతినిధి మార్చి 23(రిపబ్లిక్ న్యూస్ )**
మాజీ ఎమ్మెల్యే మరియు కర్నూల్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు శ్రీ ఎస్ వి మోహన్ రెడ్డి ,ఈరోజు మాజీ ఎమ్మెల్యే మరి కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి నగరంలోని 11వ వార్డ్ చాబూమియా మసీద్ %ాు% బాబు ఆహ్వానం మేరకు ఇఫ్తార్ కు హాజరై ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చారని అదేవిధంగా చెడుపై యుద్ధం ప్రకటించారని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ నగర వైఎస్ఆర్సిపి మైనారిటీ అధ్యక్షులు పత్తా భాష గారు చేనేత నగర అధ్యక్షుడు నీలకంటూ గ్యాస్ శీను మరియు సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాములపాడులో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు







పాములపాడు మార్చి 23 రిపబ్లిక్ న్యూస్:- మండల కేంద్రమైన పాములపాడు లోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో 94వ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కార్యదర్శి డి.స్వామన్న, టీ.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు అందరూ కలిసి పూలమాలలు, పూలు చ ఘనంగా నివాళులర్పించారు. డి.స్వామన్న మాట్లాడుతూ ఇంక్విలాల్ జిందాబాద్ అని నినదిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి భగత్ సింగ్ ఆనాడు చేసిన తిరుగుబాటు యావద్దేశాన్ని వారు వైపు తలతిప్పి సుసేలా చేసిందన్నారు. భారతదేశ విముక్తి కోసం ఆ యువకుడు ఉరి ఉరికోయ్య కు ముద్దాడాడు అన్నారు. విశ్వ మానవ సౌభ్రాతృత్వం కోసం మనుషులంతా ఒకటే అనే భావన కోసం నిలబడినవాడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. అంతరాలు లేని సమాజం సోషల్ జమే అని నమ్మి దాని ఆచరణకు శ్రీకారం చుట్టిన మేధావి అని మొదటి తరం మార్క్సు అని పేర్కొన్నారు. నా జీవితం కన్నా దేశమే గొప్పదని ప్రతి ఒక్కడు తన జన్మభూమి రుణం తీర్చుకోవాలని భగత్ సింగ్ పేర్కొన్నాడన్నారు విప్లవ పోరాటంలో కూడిన ఈ కొద్దిపాటి జీవితం నాకు చాలని అన్నాడని ఆయన పేర్కొన్నారు. అతని జీవితాన్ని యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కె.అంకన్న, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్.షర్ఫుద్దీన్ అలి, మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, సిపిఎం పార్టీ నాయకులు రంగస్వామి, బాలయ్య,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మజ్జిగ కేంద్రం ప్రారంభం




నంద్యాల మార్చి 23( రిపబ్లిక్ న్యూస్) : పట్టణం లోని గాంధీ చౌక్ లో కాత్యాయని మెడికల్ షాప్ ఆవరణంలో కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ వారి ఆర్థిక సహకారంతో అవోపా వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ చలివేంద్రం ను కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ సీఈఓ సి. వి కృష్ణమూర్తి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా బ్యాంక్ సీఈఓ సి. వి కృష్ణమూర్తి మాట్లాడుతూ కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సముద్రాల వెంకటనారాయణ శెట్టి స్ఫూర్తితో అధ్యక్షులు సముద్రాల శ్రీనివాసరావు గారి కార్యనిర్వాహకంలో గత పది సంవత్సరముల నుండి వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నది కావున బాటసారులకు దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటుకు , మజ్జిగ పంపిణీ చేస్తున్న అవోపా వారికి కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ సహకరించడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు సముద్రాల మధుసూదన్, గౌరవ అధ్యక్షులు వంకదారి గోపాలకృష్ణయ్య, ట్రెజరర్ కాల్వ సురేష్, సభ్యులు మరియు కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్స్ గుంటూరి నాగరాజ్ శర్మ, కొప్పరపు గంగాధర శెట్టి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూజెఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా కమిటీ ఎన్నిక

## అధ్యక్షునిగా విద్యాసాగర్ సెక్రెటరీగా చంద్రమోహన్ కోశాధికారిగా సంధ్యా ప్రసాద్ ఎన్నిక

### కర్నూలులో జరిగిన యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాలు






**కర్నూలు ప్రతినిధి మార్చి 23(రిపబ్లిక్ న్యూస్ )**
యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ప్రారంభించిన అనతి కాలంలోనే కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి విలేకరుల సమస్యల పై పోరాట పటిమ ను గుర్తించిన జిల్లాలోని విలేకరులు తాము ముందు ఉండి భాగస్వాములము అవుతాము అని ఆదివారం జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముందుగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఘాట్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కర్నూలు జిల్లా పరిషత్ ఎంపీపీ సమావేశ మందిరానికి విలేకరులు చేరుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలుకు చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది%జ%వై జయరాజు పాల్గొన్నారు అలాగే జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బడే సాహెబ్ మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సుధీర్ బాబు న్యాయవాది లక్ష్మీనారాయణ యాదవ్ సీనియర్ జర్నలిస్ట్ ప్రజాశక్తి చంద్రయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ జయరాజు మాట్లాడుతూ నాటికి నేటికీ జర్నలిజంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని పత్రిక స్వేచ్ఛ ఆనాడు మొదటి స్థానంలో ఉంటే నేడు 161 వ స్థానంలోకి దిగిపోయింది అని జర్నలిస్టులో పట్ల ప్రభుత్వాలు చిన్న చూపుగా వ్యవహరిస్తున్నాయి అని అణచివేతకు అవుతున్నారని జర్ణలిస్టులపై దాడులు జరుగుతున్నాయని జర్నలిస్టులకు ప్రభుత్వాలు కల్పించాల్సిన అనేక రాయితీలు చట్టాలు అమలు కావడం లేదు అని జర్నలిజం ఫోర్త్ పిల్లర్, ఫోర్త్ ఎస్టేట్ ఒక కార్పొరేట్ చేతిలోకి వెళ్లిపోయిందని ఒక వ్యాపారంగా మారింది అని కానీ నేటికీ ప్రజల పక్షాన నిలబడే ప్రతి పత్రిక విలేకరులు ఇంకా ఉన్నారని యూజేఎఫ్ తో మీరు గత వైభవాన్ని తీసుకుని రావాలని దానికి సంబంధించి నేను అండగా ఉంటాను అని ఆయన తెలియజేశారు అలాగే బడే సాహెబ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రతి సమస్యను ప్రభుత్వానికి విశదీకరిస్తున్న ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే పరిగణములుకి తీసుకుంటూ కొన్నిటిని పెడచెవిన పెడుతున్నాయి అని విశ్లేష పూర్వక ఒక ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం గా ముందుకు వస్తే చాలా బాగుంటుంది అని తెలియజేశారు కార్యక్రమం అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు కమిటీ మెంబర్స్ కర్నూలు జిల్లా అధ్యక్షునిగా విద్యాసాగర్ ను ఉపాధ్యక్షులుగా పరమేష్, కార్యదర్శిగా చంద్రమోహన్, కోశాధికారిగా సంధ్యా ప్రసాద్, ను ఈసీ మెంబర్లుగా వడ్డే విజయ్, అలాగే వరప్రసాద్, వెంకటేష్, లక్ష్మన్న నియమించడం జరిగింది. ఈ




సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో యునైటెడ్ జర్నలిస్టు ఫోరం అభివృద్ధికి సంఘ నిర్మాణానికి మండల స్థాయి నియోజకవర్గస్థాయి లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు కమిటీలు ఏర్పాటు చేసి ఆయా పరిధిలో ఉన్న సమస్యలపై విలేకరులపై జరుగుతున్న దాడులను మరియు వారిపై చూపుతున్న వ్యతిరేక భావాలను తొలగించే దిశగా అలాగే వారి అభివృద్ధికి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను, ఇళ్ల స్థలాలకు ఏర్పాటుకు పాటుపడతామని దీనికి అందరూ విలేకరులు సహకరించి ఐక్యంగా ఉండాలి అని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం కేవలం విలేకరుల అభివృద్ధి కొరకే పాటుపడుతుందని ప్రతి ఒక్క సభ్యునికి ఇందులో ప్రశ్నించే హక్కు ఉంటుందని ఆయన తెలియజేశారు

# ఎదురెదురుగా వాహనాలు ఢీ

## ాలీ ఆటో డ్రైవర్ కు గాయాలు. -రోడ్డు నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు అంటున్న ప్రజలు

పాములపాడు మార్చి 23 రిపబ్లిక్ న్యూస్:- పాములపాడు మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామం దగ్గర ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొని పొగరు గాయపడిన ఘటన చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల మేరకు శ్రీశైలం నుండి రాయచూరు వెళుతున్న కేఏ28, ఎం 9688 నంబర్ గల తుఫాన్ వాహనం మరియు పాములపాడు నుండి ఆత్మకూరు వెళుతున్న ఏపీ29, యు 6831 నెంబర్ గల ఆటో వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొని ముందు భాగాలు నుజ్జు, నుజ్జు అయినాయి వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ట్రాలీ ఆటో యొక్క డ్రైవర్ కాశీం వలి కాలుకు దెబ్బ తగలడంతో అంబులెన్స్ లో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రోడ్డు నిర్మాణ సంస్థ ఎన్ఎస్ 340సి నేషనల్ హైవే అధికారులు ఎటువంటి జాగ్రత్తలు పాటించకపోవడం ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొంది వచ్చే వచ్చి పోయే వాహనాలను ఒకే ఒకే రహదారి గుండా ప్రయాణం చేస్తున్నప్పటికీ ఇక్కడ రోడ్డు నిర్మాణ సమస్య ఎటువంటి సూచికలు



గాని, వాహనాలను మళ్లించడం గాని చేయడం లేదని వాహనాలు అధిక స్పీడ్తో వస్తున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం అస్త వ్యస్తంగా నిర్మాణం చేసి, అక్కడక్కడ గుంతలు ఉన్నప్పటికీ సరైన జాగ్రత్తలు పాటించకుండా పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల సమీపంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే, వాహనాల రాకపోకలను అనుమతించాలని లేనిపక్షంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి వాహనాలకు తగు జాగ్రత్తలు తెలియజేయాలని కోరారు. రోడ్డు నిర్మాణ సంస్థల పనిచేసే సిబ్బంది నిర్లక్ష్య వహిస్తూ, ర్యాష్ డ్రైవింగ్, ముందు వెనకాల చూసుకోకుండా డ్రైవింగ్ చేస్తూ ఇప్పటికే చాలామందికి గాయాలు తగిలి, ఆసుపత్రిలో పాలై చికిత్స పొందుతున్నారని నిర్మాణ సంస్థ ఎవరికి ఎటువంటి పరిహారం చెల్లించకుండా రాజకీయ అండ, దండలతో ముందుకు సాగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు, తోటి నిర్మాణ సంస్థ స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి తగు పరిహారం చెల్లించి, వారిని ఆదుకోవాలని బాధితుల కుటుంబ సభ్యులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు స్పీకర్ పరామర్శ

## హైదరాబాద్‌లో ఇంటికెళ్లి పరామర్శించిన అయ్యన్నపాత్రుడు -మంత్రులు అనగాని, గొట్టిపాటి పరామర్శ









హైదరాబాద్ మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పరామర్శించారు.ఆదివారం హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ లో ఫరూక్ నివాసానికి స్పీకర్ వెళ్లారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో మంత్రి ఫరూక్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు మధ్య సహచర స్నేహబాంధవ్యం కలిగి ఉన్నారు. తన సహచరుడు, మిత్రుడు మంత్రి ఫరూక్ సతీమణి షెహనాజ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపంను స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యక్తం చేశారు. మనో ధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులతో స్పీకర్ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్సీ రామారావు,టిడిపి పోరెడ్డి బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం టిడిపి నేత గౌరు వెంకట్ రెడ్డి, ఆర్జీఎం విద్యా సంస్థల చైర్మన్ మిద్దె శాంతి రాముడు తో పాటు పలువురు ప్రముఖులు మంత్రి ఫరూక్ ను పరామర్శించారు.

# పేద రోగులకు పీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా.

## రూ. 12 లక్షల పీఎం రిలీఫ్ ఫండ్ నిధుల విడుదల - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల, మార్చి 23, రిపబ్లిక్ న్యూస్ :**
అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద రోగులకు ప్రధానమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని, నంద్యాల జిల్లాలో నలుగురు పేద రోగులకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 12 లక్షల నిధులు నా ద్వారా రోగులకు విడుదల అయ్యాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరిస్తూ నాగాలుటి బి సి కాలనీకి చెందిన షేక్ గౌషీయా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుందని, అలాగే నంద్యాల పూ బాలసుబ్బయ్యతోట ప్రాంతానికి జి. దేవి, కరిమద్దేల గ్రామానికి చెందిన గిరిరెడ్డి గాయత్రి, సుంకేసుల గ్రామానికి చెందిన చింతమనేని పెద్ద సుబ్బాయ్యలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారని, రోగులు, వారి కుటుంబ సభ్యులు తమను సంప్రదించడంతో ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహకారం అందించేందుకు తన ఎంపీ లెటర్ ద్వారా పీఎం రిలీఫ్ ఫండ్ కు పంపడంతో ప్రధాన మంత్రి కార్యాలయం వెంటనే స్పందించి ఒక్కొక్క భాధితులకు రూ. 3 లక్షలు చొప్పున నలుగురు రోగులకు రూ. 12 లక్షలు పీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేసి నేరుగా రోగి బ్యాంక్ అకౌంట్ కే జమచేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి



శబరి చెప్పారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జబ్బుతో ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మను ఆశ్రయించగా మా ఆసుపత్రి బిల్లులు, ఎంపీ లెటర్ తో ప్రధాన మంత్రి కార్యాలయంకు ఎంపీ శబరమ్మనే పంపించి అవసరమైన ఆసుపత్రి బిల్లులకు పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించి మా బ్యాంకు అకౌంట్ కే జమచేయడం ఎంతో దైర్యం ఇచ్చిందని పీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు ప్రత్యేక ధన్యవాదములు చెబుతున్నామని రోగులు, వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

## : లయన్స్ గవర్నర్ మాఘం గౌతం

**లయన్స్ గవర్నర్ పర్యటన సందర్భంగా**

**మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు**

**.దివ్యాంగులకు కుట్టు మిషన్లు,**

**వినికిడి యంత్రాలు,చక్రాల కుర్చీలు , మందుల పంపిణీ.**

**. దివ్యాంగ విద్యార్థులు 11 మందికి ఉపకార వేతనాలు**

**. 40 దివ్యాంగ కుటుంబాలకు ఉగాది రంజాన్ సరుకుల కిట్లు పంపిణీ**

**. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు బియ్యం, నిత్యావసర కిట్ల పంపిణీ**

**. లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకుల పంపిణీ**



నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో దివ్యాంగులకు కుట్టు మిషన్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ గవర్నర్ మాఘం గౌతమ్.

నంద్యాల మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్) :

ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతం నంద్యాల పర్యటన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజుల నిర్వహణలో,ఐ.ఎమ్ ఏ .రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ,లయన్స్ జిల్లా చైర్మన్,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల పర్యవేక్షణలో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కూర ప్రసాద్ అరవేటి రాఘవేంద్రల సహకారంతో పేద మహిళకు ఉపాధి కోసం తోపుడు బండి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లగిశెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి,తోట శ్రీనివాస్, కూర మురళీకృష్ణ ప్రసాద్,పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్ ,గోళ్ళ సుదర్శనం, రామన్న, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఆర్ల వెంకటస్వామిల సౌజన్యంతో 15 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లు,బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ రాజీవ్,ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, రాయసం బాబురావు, శ్రీ రామ డిజిటల్ అధినేత చంద్రమోహన్ ల ఆర్థిక సహకారంతో 5 చక్రాల కుర్చీలు,బవిరిశెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, రావుస్ కళాశాల మౌని చంద్ర, రాహుల్ ప్రింటర్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి, దూదేకుల దస్తగిరి, నాగ వీరాంజనేయులు విరాళంతో ఆరు మంది బధిరులకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. 22 మంది పేద విద్యార్థులకు రెండు వేల రూపాయల చొప్పున గోళ్ల సుదర్శనం,బాల అకాడమీ రవీంద్రనాథ్,ఎలుకూరి సురేష్, చింతమాని లాలి స్వామి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ మురళీకృష్ణ ల సహకారంతో ఉపకార వేతనం అందజేశారు. నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్స్ అధినేత రమేష్ సౌజన్యంతో 10 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు. స్థానిక స్నేహ వృద్ధాశ్రమానికి లయన్స్ యువజన విభాగం సభ్యులు కూర ప్రసాద్, రాజ్ భవన్, వంకదారి భరత్, కిషోర్ , సుహాస్ రాఘవ, పవన్, రాఘవ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సందీప్, సుజిత్ రాఘవ, బొగ్గరపు పవన్ ల సౌజన్యంతో 100 కేజీల కంది బేడలు అందజేశారు. స్నేహ వృద్ధాశ్రమంలో స్వామి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ మాఘం గౌతం ఆవిష్కరించారు. పోలూరురోడ్డు లో ఉన్న జీవనజ్యోతి అంధుల పాఠశాలలో ఉన్న 25 మంది అంధ విద్యార్థులకు కాస్మెటిక్స్ కిట్లు,50 కేజీల బియ్యం లైన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ల నాగరాజు సౌజన్యం తో అందజేశారు. 40 మంది దివ్యాంగ కుటుంబాలకు ఉగాది, రంజాన్ సరుకుల కిట్లను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి,లెక్చరర్ కుమ్మరి సురేష్, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొడ్డా సుంకయ్య, పాలూరి ప్రశాంత్,జాకీర్ హుస్సేన్ ,డివి సుబ్బయ్యల సహకారంతో అందజేశారు. లైఫ్ పరివర్తన సెంటర్ హెచ్ఐవి బాలలకు నిత్యావసర సరుకులు పసుపులేటి రఘురాముడు సహకారంతో అందించారు. వివిధ సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలను సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి వేణుమాధవ్, ఎం.పీ. వి. రమణయ్య, సతీష్ కుమార్ ల సహకారంతో శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు. మధ్యాహ్నం బాలాజీ కళ్యాణమండపం సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. జీవనజ్యోతి అంధుల పాఠశాలకు క్లాస్ రూమ్ బెంచీల కోసం విరాళం ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు తమ పిల్లలను లయన్స్ క్లబ్ లో చేర్పించి వారితో సేవా కార్యక్రమాలను నిర్వహింప చేసి సేవా వారసత్వాన్ని అందించడం విశేషం అన్నారు. పిల్లలకు ఆస్తులతో పాటు సేవా తత్వాన్ని కూడా వారసత్వంగా పంచాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ అంధుల కోసం కృత్రిమ మేధ తో రూపొందించిన కంటి అద్దాలను నంద్యాలలో, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో దృష్టిలోపం ఉన్నవారికి అందించడానికి అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థతో సంప్రదిస్తామని ప్రకటించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ భవిష్యత్తులో నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని ప్రకటించారు . లయన్స్ గవర్నర్ మాఘం గౌతమ్ ను నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ , జాన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నెల్లూరు లయన్స్ క్లబ్ నాయకులు విక్రమ్, కిరణ్, ఎంపీ వి రమణయ్య,లయన్స్ సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, లబ్ధిదారులు ,లయన్స్ క్లబ్ జిల్లా సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు , ఆంజనేయులు గుప్తా పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం

**విప్లవ కెరటాలు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా**
**ఘన నివాళులు అర్పించిన పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి రఫీ**




నంద్యాల మార్చి 23 (రిపబ్లిక్ న్యూస్) :
పట్టణం ఆత్మకూర్ బస్టాండ్ సమీపంలో ఉన్న పి.డి.ఎస్.యు కార్యాలయంలో ఆదివారం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతి సందర్భంగా పి.డి.ఎస్.యు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాపి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.యం.డి.రఫీ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అని స్వాతంత్రం మా జన్మహక్కుని బ్రిటిష్ పార్లమెంట్ మీద ఒక మందు గుండు బాంబును విసిరి తన నిరసన తెలిపిన వ్యక్తి భగత్ సింగ్ అని ఉద్ఘాటించారు, అత్యంత చిరుప్రాయంలో 22 ఏళ్ల వయసులో భారతదేశం కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, ఆశయాల కోసం పి.డి.ఎస్.యు నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బ్రిటిష్ సామ్రాజవాదుల నుండి మాతృభూమి విముక్తి కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారని, వారిలో అగ్ర ఘన్యులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ లని, 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరి ముగ్గురిని క్రూరంగా ఉరితీసారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నాడు ప్రవేశపెట్టిన మోకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుందన్నారు. విద్య సామాజిక అవసరాలకు కాకుండా కార్పొరేట్ కాషాయ శక్తుల అవసరాలకు అనుకూలంగా నేడు విద్యారంగాన్ని కాషాయ పాలకుల మారుస్తున్నారుని కేంద్ర 20 శాతం రాష్ట్ర బడ్జెట్ 30 శాతం జీడిపిలో 6శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా ఆ నిధులను కేటాయించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. మోడీ ఇచిన హామీ లో ప్రతి సంవత్సరం రెండు కోట్లు విడుదల చేస్తానని చెప్పి మాట మార్చారని, ఉద్యోగాల హామీ కలగానే మిగిలిందన్నారు. మరోవైపు విశాఖ వుక్కు ఫ్యాక్టరీ, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే రక్షణ రంగం విమానయానం బొగ్గు గనులు వంటి సమస్యలన్నీ ఆదానీ అంబానీ పోస్కో వంటి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్నారు. మెగా డీఎస్సీ పెరు చెప్పి 16,437 పోస్టు విడుదల చేస్తా%శీ% అని చెప్పి అని 9 నెలలు పూర్తయ్యాయి, ఇప్పటికి ప్రకటించలేదు. మాతృదేశ విముక్తి కోసం అశువులు బాసిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థి యువతరం దేశంలో రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయలను విధ్వంసం చేసే యు జి సి నూతన నిబంధనలకు వ్యతిరేకముగా పోరాటం చేయాలనీ, సామ్రాజ్యవాద ఫాసిస్టు దాడులను ఖండించాల్సిన అవసరం మోడీ ప్రభుత్వ విద్యా కాసాయికరణ బ్రాహ్మణీయ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించాలని నిరసిస్తూ మార్చి 23 నుండి 30 వరకు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభ నిర్వహింస్తామని పి.డి.ఎస్.యు, రాష్ట్ర కార్యవర్గ%శీ% నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్, నంద్యాల పట్టణ నాయకులు సుభాన్, హరి, నాయక్, కిరణ్, వినయ్, బాలాజీ, ధను, తదితరులు పోల్గొన్నారు .

## బనగానపల్లెలో సీఎం రిలీఫ్ పంఢ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





బనగానపల్లె, మార్చి 23, రిపబ్లిక్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద ధరఖాస్తు చేసుకున్న 36 మందికి దాదాపు రూ. 34 లక్షలు మంత్రి చేతులు మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి... సందర్భంగా ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రత్యేకంగా అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. దీంతో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు..

## ముస్లిం పెద్దలను ఇఫ్తార్ విందు ఆహ్వానించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, మార్చి 23, రిపబ్లిక్ న్యూస్ ::
ప్రజలంతా మత సామరస్యంతో అన్నదమ్ములుగా కలిసి మెలిసి ఉండాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని నేడు బనగానపల్లిలోని ముస్లిం మైనార్టీ సోదరులను ఇఫ్తార్ విందుకు మంత్రి స్వయంగా ఆహ్వానించడం జరిగింది.. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో పాల్గొనే ముస్లిం మైనార్టీ సోదరులకు వ్యక్తిగతంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం గతం నుంచి ఆనవాయితీగా వస్తుంది.. ఈ నేపథ్యంలో ఈ నెల 26 న తేదీన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న క్రమంలో ముస్లిం మత పెద్దలైన మౌజామ్, ఇమామ్ లకు దుస్తులు పంపిణీ చేసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇఫ్తార్ విందుకు ఆహ్వానించడం జరిగింది..

## ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి





బనగానపల్లె, మార్చి 23, రిపబ్లిక్ న్యూస్ :
ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సూచించారు.. నేటి సాయంత్రం నుంచి రాత్రి వరకు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడంతో పాటు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహంచిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది.

## బనగానపల్లె పట్టణంలో డ్రైనేజ్ లీకేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**బనగానపల్లె, మార్చి 23, రిపబ్లిక్ న్యూస్ ::**



బనగానపల్లె పట్టణంలో ఎన్జీవో కాలనీలో కాలినడకన వెళ్తున్న క్రమంలో రోడ్లపై మురుగునీరు ప్రవహించడాన్ని గుర్తించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..మురుగునీరు ప్రవహించే డ్రైనేజీ కాలువల్లో చెత్త చెదారంతో నిండి ఉండటంతో మురికి నీరు రోడ్లపైకి రావడంపై మండిపడ్డ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. మన చుట్టూ ఉన్న పరిసరాలు అపరిశుభ్రంగా మారితే దోమలు వంటి క్రిమి కీటకాలు పెరుగుతాయని.. తద్వారా అంటూ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి.. కాబట్టి తక్షణమే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి మురుగునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించిన మంత్రి..



# హద్దులు దాటి అసభ్యంగా.. కరెక్ట్ కాదు!

హీరోయిన్లు చాలామంది సినిమా అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఈ క్రమంలో ఛాన్సుల్ని అందుకునే విషయంలో పలు సవాళ్లు ఎదురవుతుంటాయి. కానీ నిధి అగర్వాల్ కి మాత్రం తొలి మూవీ చేసేటప్పుడు వింతైన కండీషన్ పెట్టారట. అది చూసి ఈమె షాకైందట. ''మున్నా మైకేల్' మూవీతో నా కెరీర్ మొదలైంది. ఇదో బాలీవుడ్ మూవీ. టైగర్ ష్రాఫ్ హీరో. ఈ సినిమాకు ఓకే చెప్పిన తర్వాత నాతో ఓ కాంట్రాక్ట్ పై సంతకం చేయించారు. అందులో నో డేటింగ్ అనే కండీషన్ కూడా ఉంది. అంటే సినిమా పూర్తయ్యేవరకు హీరోతో నేను డేటింగ్ చేయకూడదనమాట.కాంట్రాక్ట్ మీద సంతకం పెడుతున్నప్పుడు ఇవన్నీ గమనించలే గానీ తర్వాత వీటి గురించి తెలిసి ఆశ్చర్యపోయాను' అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తెలుగులో హరిహర వీరమల్లు, రాజాసాబ్ సినిమాలు చేస్తున్న నిధి.. ట్రోలింగ్ గురించి కూడా మాట్లాడింది. 'మంచి, చెడు చెప్పడానికి పద్ధతి ఉంది. హద్దులు దాటి అసభ్యంగా మాట్లాడటం మాత్రం సరికాదు. నేను అస్సలు ఇలాంటివి పట్టించుకోను' అని నిధి చెప్పుకొచ్చింది

# తెలుగులో సినిమా చేయకపోవడానికి కారణం అదే



పా. రంజిత్‌తో తంగలాన్ వంటి సూపర్ హిట్ అందుకున్న నటుడు చియన్ విక్రమ్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇందులో భాగంగానే ఆయన నటిస్తున్న ఒక చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వీర ధీర శూరన్' ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్‌పై రియా శిబు నిర్మిస్తుంది. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌ను వదలగా మంచి స్పందన తెచ్చుకుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో తాజాగా తెలుగులో ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకకు నటులు విక్రమ్‌తో పాటు ఎస్‌జే సూర్య వచ్చి సందడి చేశారు. అయితే వేడుకలో ఒక రిపోర్టర్ విక్రమ్‌ని అడుగుతూ.. తెలుగులో స్ట్రెయిట్ సినిమాలు ఎందుకు చేయట్లేదని అడుగుతాడు. దీనికి సమాధానంగా విక్రమ్ మాట్లాడుతూ.. దానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి మంచి కథ దొరకకపోవడం. మరోకటి.. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పాకడం. పాన్ ఇండియా సినిమాల వలన నేను తమిళంలో చేసిన సినిమాను మీరు తెలుగులో ఇక్కడ చూస్తున్నారు. తెలుగులో వచ్చిన సినిమాలను నేను ఓటీటీలో తమిళంలో చూస్తున్నాను. ఇలా ఎక్కడ చేసిన చూసే భాష ఒకటే అవుతుంది కాబట్టి తెలుగులో చేయడం లేదంటూ విక్రమ్ చెప్పుకోచ్చాడు. ఈ చిత్రంలో మలయాళ విలక్షణ నటుడు సూరజ్ వెంజరముడ్‌తో పాటు ఎస్.జె.సూర్య, దుశరా విజయన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## 'లుసిఫర్ 2' సినిమాకి మోహన్‌లాల్ పారితోషికం ఎంతంటే.!



మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్ బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.

## అందరూ నన్ను తెలుగమ్మాయనుకుంటారు..

# కోపం వస్తే తెలుగులోనే తిడతా!



పదిహేనేళ్ల వయసులోనే కెమెరా ముందుకు వచ్చేసింది మిల్కీ బ్యూటీ తమన్నా. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేసింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ఓదెల 2. ఇది 2021లో వచ్చిన ఓదెల రైల్వే స్టేషన్‌కు సీక్వెల్‌గా తెరకెక్కింది. హెబ్బా పటేల్, వశిష్ట సింహ కీలక పాత్రలు పోషించారు. సంపత్ నంది పర్యవేక్షణలో అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. శనివారం నాడు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. ఏప్రిల్ 17న ఓదెల 2 ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో తమన్నా ముఖం రక్తసిక్తంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. అందరూ నన్ను తెలుగమ్మాయే అనుకుంటారు. నేను కూడా అలాగే ఫీలవుతాను. నాకు కోపం వచ్చినప్పుడు తెలుగే మాట్లాడతాను. తెలుగులోనే తిడతాను అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ఓదెల 2 కోసం తమన్నా మాంసాహారం తినడం కూడా మనేసింది.




# యష్ 'టాక్సిక్' రిలీజ్ డేట్ ఫిక్స్

'కేజీఎఫ్' పేరుతో డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో యష్ గుర్తొస్తారు. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలతో వీళ్ల కెరీరే మారిపోయింది. ప్రస్తుతం నీల్.. తారక్ తో మూవీ చేస్తుండగా, యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నాడు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తీస్తున్న 'టాక్సిక్'.. భారీ స్థాయిలో తీస్తున్నారు. కొన్నిరోజుల క్రితం బెంగళూరులో షూటింగ్ వల్ల ఈ మూవీ వివాదంలోనూ చిక్కుకుంది. సరే ఇవన్నీ పక్కనబెడితే ఇప్పుడు చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 19న థియేటర్లలోకి వస్తామని పేర్కొన్నారు. మార్చిలో అంటే పరీక్షల సీజన్. అయినా సరే యష్ వస్తున్నాడంటే సాహసమనే చెప్పాలి. మరోవైపు తర్వాత వారమే అంటే మార్చి 26న నాని 'ప్యారడైజ్' రిలీజ్ కానుంది. మరోవైపు రామ్ చరణ్-బుచ్చిబాబు ప్రాజెక్టుని కూడా 26నే రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఒకవేళ ఇది ఫిక్స్ అయితే మాత్రం 'టాక్సిక్' వల్ల చరణ్ కి కాస్త ఇబ్బంది ఉండొచ్చు. ఎందుకంటే యష్, చరణ్.. ఇద్దరివీ పాన్ ఇండియా మూవీసే. వారం గ్యాప్ లో ఈ రెండు సినిమాలు రిలీజై హిట్ అయితే పర్లేదు. లేదంటే మాత్రం ఒకరి వల్ల మరొకరికి వసూళ్లపై దెబ్బ పడే ఛాన్స్ ఉండొచ్చు.

# గరళం

## గ్రామీణ ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం

# తాగేస్తున్నారు



- గ్రామీణ ప్రజలను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం
- గుక్కెడు మంచి నీళ్లు ఇవ్వండి మహా ప్రభో
- 40 ఏండ్లకే వృద్ధాప్యం మీదపడుతుంది ....
- కాళ్ళు చేతులు వంకర పోతున్నాయి

**కర్నూలు బ్యూరో,**
**మార్చి 23 ( రిపబ్లిక్ న్యూస్):**

త్రాగేందుకు గుక్కెడు నీళ్లు లేక గ్రామీణ ప్రజలు అల్లాడిపోతున్నారు. బిందదు మంచి నీళ్ల కోసం మైళ్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో ఇబ్బందుల కు గురవుతున్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదు. ఎన్నో సంవత్సరం నుండి గ్రామీణ ప్రజలు ఎదురుకుంటున్నదే. ఎం పాపం చేశారని వీళ్లకు ఇంతటి శిక్ష. అధికారుల నిర్లక్ష ఫలితంగానే తాగునీరు అందుకో లేకపోతున్నారు. అధికారులు నిమ్మకు నీరు తెచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. గుక్కేడు మంచి నీళ్ళు ఇవ్వండి మాకు అంటూ అధికారుల కాళ్ళ పడుతున్నారు. నేను నీ ప్రభుత్వాలు మారుతున్నా వీరికి గుక్కడు మంచినీళ్లు ఇచ్చే నాథుడు కరువయ్యాడు.
సరదాగా ఆడుకోవాల్సిన చిన్నారుల కాళ్లు చేతులు వంకర పోయి 20 ఏళ్లకే వంగి పోతున్నారు. యువకులు 30 ఏళ్లకే వీరికి వృద్ధాప్యం మీద పడుతుంది. ఇంతటి పరిస్థితుల్లో వీరు జీవిస్తున్నారు. ఆదోని ఎమ్మిగనూరు, డోన్, బనగానపల్లె, మంత్రాలయం, నంద్యాల, పాణ్యం,పరిధి లో ఉన్న గ్రామాల లో ఈ పరిస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారు. కర్నూల్ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య రోజురోజుకు ఎక్కువ అయిపోతుంది. రక్షిత మంచినీరు దొరక్క జనం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామీణ ప్రాంతాల వైపు అధికారులు, ఎమ్మెల్యే లు వచ్చి సమస్య పరిస్కారం చూపడం లేదు. అక్కడికి వెళ్లి చుస్తే వారు పడుతున్న ఇబ్బంది క్షేత్ర స్థాయి పరిశీలలో ఎన్నో వాస్తవాలు కళ్లకు కట్టినట్టు కనబడతాయి. ఈ ఫ్లోరైడ్ నీటిని తాగి ఊరు ఊరంతా చిన్న పెద్ద ముసలి తేడా లేకుండా కనీసం నడవలేని పరిస్థితిలో ఉన్నారు. మూత్రపిండాల సమస్య మోకాల నొప్పులతో సతమతమవుతున్నారు. తీవ్రమైన జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. కొందరు యువకులు ఎదుగుదల లేకుండా పోయింది. పెద్దకడబూరు మండలం చిన్న కడుబూరు కంబాలదిన్నె పీకల పెద్ద జాలవాడి పేద నేలటూరు గ్రామాలలో అధికంగా ఈ సమస్య ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఎమ్మిగనూరు పరిధిలోని మల్కాపురం, దైవం దీన్నే, బైలుప్పల,అగ్రహారం, మంత్రాలయం పరిధిలోని వగరు మాలపల్లి కనకవీడు,సోమల గూడూరు, పల్లిపాడు, తదితర గ్రామాల్లో పరిస్థితి దారుణం గా ఉంది. 2.3 శాతం ఫ్లోరైడ్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కొన్ని రక్షిత మంచి నీటి పథకాలు మరుగున పడ్డాయి.

చేతి బోర్ల మీద ఆధారపడి ప్రజలు దాహం తీసుకోవాల్సి వస్తుంది. ఈ నీళ్ల తాగి అందరు మోకాలు పట్టుకోవడం చేతులు వంకర తిరగడం ఎక్కువ గా ఉంది. చాలా మందికి నరాలు పట్టుకోవడము జెరుగుతుంది. ఈ గ్రామాల్లో శుద్ధ జలాని అందించాలని అధికారులు నిర్ణయించారు 1.98 కోట్ల రూపాయలతో ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. అదే ఎందుకు పనికి రాకుండా మిగిలిపోయాయి. మరి కొన్ని ప్రారంభానికి నోచుకోలేదు. మొత్తం 24 ప్లాట్లు ఏర్పాటు చేయగా వీటిలో 16 ప్లాంట్లు పనిచేయడం లేదు. నీరు ఘనంగా మారి ప్రజల ప్రాణాలను హరిస్తుంది.

### ఫ్లోరైడ్ సమస్య ఉన్న గ్రామాలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 194 గ్రామాల్లో ఫ్లోరైడ్ కోరలు చాచాయి. కర్నూలు జిల్లాలో 106 గ్రామాల్లో ఫ్లోరైడ్ తీవ్రత ఉంది.నంద్యాల జిల్లాలో 88 గ్రామాల్లో ఫ్లోరైడ్ తీవ్రత ఎక్కువగా ఉంది. ఫ్లోరైడ్ సమస్య నివారణ చర్యలు ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.
ఆరో ఓ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.





### రక్షిత నీటి పథకాలకు గ్రహణం...

అక్కడి ప్రజల గొంతు తడవాలంటే వాగులు, వంకల్లో చెలమ నీరే దిక్కు. కొందరు పొలాల నుంచి బోరు నీరు తెచ్చుకుంటున్నారు. వారి సమస్యల పరిష్కారానికి రక్షిత తాగునీటి పథకాలు మంజూరయ్యాయి. కానీ ప్రభుత్వ అలసత్వంతో వాటికి నిధులు మంజూరు కాలేదు. ఫలితంగా 20కి పైగా గ్రామాల గొంతులెండుతున్నాయి. కర్నూలు జిల్లాలో రూ.28.70 కోట్ల నిధులతో చేపట్టిన పథకాలు అలంకారప్రాయంగా మిగిలి పోయాయి.
కర్నూలు జిల్లా 106 గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య తీవరంగా ఉంది. మంచినీళ్లలో ఫ్లోరైడ్ శాతం 1.50 పిపిఎం శాతం దాడితే ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తుందని డాక్టర్లు చెబుతూనే ఉన్నారు గ్రామాల్లో 3 పిపిఎం ఫ్లోరైడ్ శాతం ఉన్నట్లు గుర్తించారు.
మరోవైపు గుమ్మడాపురం రక్షిత తాగునీటి పథకం రూ.11.70కోట్లతో చేపట్టారు. ఈ పథకం నిధుల్లేక ఎక్కడి పనులు ఆక్కడే నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం గుత్తేదారు చేసిన పనుల వరకు బిల్లులు చెల్లించారు. ఆ తర్వాత నిధులు మంజూరు కాలేదని పనులు ఆపేశారు.

.....

### భయ పెడుతున్న ఫ్లోరైడ్ భూతం

బుక్కిట నీరు యువత పాలిట గారళంగా మారి ప్రాణాలను హరిస్తుంది. ఈ నీరు యువతకు శాపంగా మారి జీవితాలను నరక ప్రయంగా మార్చేస్తుంది. తుంగభద్ర నదితో పాటు హంద్రి, కుందు ఏర్లు ఉన్నా పల్లెల్లో మాత్రం రాయలసీమలో ఎక్కడ లేని విధంగా తాగునీటి కష్టాలు తాండవం చేస్తున్నాయి. రోజు రోజు కు ఫ్లోరైడ్ భూతం యువతరాన్ని కాటేస్తుంది. భయ బ్రాంతులకు గురిచేస్తుంది. కర్నూలు జిల్లాలో 20కి పైగా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వాగులు, వంకల్లో చెలమ నీటితో గొంతు నింపుకుంటున్నారు. ఇంకా వేసవిలో గొంతులు ఎందుతున్నాయి.



### తాగు నీటి కష్టాలు తీరడం లేదు



జిల్లాలోని పల్లెల్లో దాహార్తి తీర్చేందుకు 2015–16లో రక్షిత మంచి నీటి పథకాలకు అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నందికొట్కూరు మిడుతూరు పరిధిలోని తలముడిపి, కొత్తపల్లి మండలం గుమ్మడాపురం వద్ద కోట్ల రూపాయల అంచనాలతో రెండు పథకాలు ప్రారంభించారు. తలముడిపి పథకానికి అలగనూరు జలాశయం నుంచి, గుమ్మడాపురం పథకానికి కృష్ణానది నుంచి నీటిని అందించాలి. అక్కడ శుద్ధి చేసి పల్లెలకు తాగునీటిని సరఫరా చేయాలని అధికారులు ప్రణాళికలు రచించారు. ఈ రెండు పథకాల ద్వారా 20కి పైగా గ్రామాలకు నీటిని సరఫరా చేయాల్సి ఉంది.15 వేల మందికి తీరని కష్టాలుఅలగనూరుతో పాటు మరో తొమ్మిది గ్రామాలకు తాగు నీరు ఇచ్చేందుకు 14.50 కోట్ల రూపాయలతో తలముడిపి రక్షిత పథకాన్ని చేపట్టారు. ఆ తర్వాత పనులు ప్రారంభం కాగానే ఉప్పలదడియ, మాసపేట రెండు గ్రామాలను ఈ పథకంలో కలిపారు. గుత్తేదారునికి ఇప్పటివరకు 9 కోట్ల రూపాయల వరకు చెల్లించారు. 2018 నాటికి పూర్తి కావాల్సిన పథకం నిధులు అందక జాప్యమైంది. జీఎస్టీ పెరగడంతో వ్యయాన్ని రూ.17 కోట్లకు పెంచి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇంకా నిధులు విడుదల కాలేదు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com